క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని విజేత బార్ అండ్ రెస్టారెంట్ ఎదుట మంగళవారం జరిగింది. వివరాల మేరకు..పట్టణానికి చెందిన షేక్ ముస్తఫా (46) రోడ్డుపై వెళ్తుండగా గుంటూరు వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ముస్తఫా పైనుంచి కారు వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. చెవుల్లో నుంచి రక్త స్రావం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలకు పాల్పడితే కఠిన చర్యలు

నకరికల్లు: పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి.రాంబాబు మంగళవారం హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా వివాదాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అన్ని పార్టీలు సంయమనం పాటించి ప్రశాంతంగా ఉండాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన వారి గురించి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

అనుమతులు లేకుండా ర్యాలీలు వద్దు

రాజుపాలెం: ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటణలు జరగకుండా ఎస్ఐ షమీర్ బాష బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం ఎస్ఐ సమస్యాత్మక గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నారు. 6వ తారీకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. అందరు సమన్వయం పాటించాలని, అనుమతులు లేకుండా ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు.

మతి స్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య



వెల్దుర్తి: మతి స్థిమితం లేని ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సిద్దయ్య (33) ఎంఏ చదువుకొని ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాకపోవటంతో రెండేళ్ల నుంచి మతి స్థిమితం కోల్పోయాడు. ఈ నెల 2వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి.. సాయంత్రం వరకు సిద్దయ్య తిరిగి ఇంటికి రాకపోవటంతో బంధువులు గ్రామంలో విచారించినా ఎక్కడా లేడు. మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని గంగలకుంట రోడ్డుకు పక్కన గల చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సిద్దయ్య మృతదేహాన్ని చెట్టు నుంచి తొలగించి పోస్టుమార్టం నిర్వహించారు. సిద్దయ్య తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. అనంతరం బొమ్మనబోయిన పెద బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సత్తెనపల్లిలో కూటమి అభ్యర్థి విజయం

- కన్నా లక్ష్మీనారాయణకు 27,196 ఓట్ల మెజార్టీ
- నియోజకవర్గంలో నాల్గవ స్థానంలో నిలిచిన నోటా

సత్తెనపల్లి: సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఓటర్లు ఎన్డీయే కూటమి అభ్యర్థి కన్నాలక్ష్మీ నారాయణకే అధికంగా ఓటు వేశారు. వైఎస్సార్ సీపీ నుంచి అంబటి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నుంచి చుక్కా చంద్రపాల్, బీఎస్పీ నుంచి పేరు పోగు నవీన్ బాబు, జాతీయ జనసేన పార్టీ నుంచి గోదా వెంకటరమణ, జై బీమ్‌రావు భారత్ పార్టీ నుంచి జొన్నలగడ్డ విజయ్ కుమార్, యుగ తులసి పార్టీ నుంచి యామోజి. హనుమంతురావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి రంగిశెట్టి నాగేశ్వరరావు, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి షేక్ దరియా వలి, స్వతంత్రులుగా గడ్డం రాంబాబు, పి.గోవింద రమేష్‌బాబు, జక్రియ కందుకూరి, పాడి మణికంఠ, మేకల వేణు మాధవరెడ్డి, మేకల సుబ్బారావు పోటీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,42,047 మంది ఉండగా 2,10,500 ఓట్లు పోలయ్యాయి. నియోజక వర్గంలో మొత్తం 274 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ఎన్డీయే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణకు 1,15,793 ఓట్లు రాగా ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి రాంబాబుకు 88,597 ఓట్లు వచ్చాయి. కన్నా లక్ష్మీనారాయణ 27,196 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 78 పోలింగ్ బూత్‌ల్లో అంబటి రాంబాబు ఆధిక్యతను ప్రదర్శించగా 196 బూత్‌ల్లో కన్నా లక్ష్మీ నారాయణ ఆధిక్యతను చాటుకున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చుక్కా చంద్రపాల్‌కు 1,527 ఓట్లు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి పేరుపోగు నవీన్‌బాబుకు 628 ఓట్లు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి గోదా వెంకటరమణకు 116 ఓట్లు, జై బీమ్‌రావు భారత్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్‌కుమార్‌కు 162 ఓట్లు, యుగ తులసి పార్టీ అభ్యర్థి యామోజి హనుమంతు రావుకు 105 ఓట్లు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి రంగిశెట్టి నాగేశ్వరరావుకు 84 ఓట్లు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి షేక్ దరియావలికి 45 ఓట్లు, స్వతంత్రులుగా బరిలో దిగిన గడ్డం రాంబాబుకు 58 ఓట్లు, పి.గోవింద రమేష్ బాబుకు 28 ఓట్లు, జక్రియ కందుకూరికి 207 ఓట్లు, పాడి మణికంఠకు 107 ఓట్లు, మేకల వేణుమాధవ రెడ్డికి 77 ఓట్లు, మేకల సుబ్బారావుకు 89 ఓట్లు రాగా.. నోటాకు 1,114 ఓట్లు వచ్చాయి. ఇక నియోజకవర్గంలో రౌండ్ల వారీగా ప్రధాన పార్టీల కు చెందిన ఇరువురు అభ్యర్థులకు వచ్చిన ఓట్లు, మెజార్టీ వివరాలు ఇలా..



కన్నా లక్ష్మీ నారాయణకు గెలుపు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న సత్తెనపల్లి ఆర్వో మురళీకృష్ణ

రౌండ్	అంబటి రాంబాబు	కన్నాలక్ష్మీనారాయణ	కన్నా మెజార్టీ
01	4,831	5,277	446
02	3,982	5,977	1,995
03	5,104	6,585	1,481
04	4,604	6,874	2,270
05	3,362	8,165	4,803
06	5,020	7,441	2,421
07	4,342	5,909	1,567
08	4,476	5,910	1,434
09	4,406	5,730	1,324
10	4,023	5,494	1,471
11	4,411	5,754	1,343
12	5,495	6,091	596
13	4,798	4,295	(అంబటి మెజార్టీ) 503
14	4,977	5,633	656
15	4,500	5,601	1,101
16	4,189	5,482	1,293
17	4,879	5,547	668
18	5,236	4,185	(అంబటి మెజార్టీ)1,051
19	3,427	6,062	2,635
20	2,535	3,781	1,246
మొత్తం	88,597	1,15,793	27,196

ప్రవీణ్ వైపు.. పెదకూరపాడు

- వైఎస్సార్ సీపీ అభ్యర్థి నంబూరు శంకరరావుకు 90,695 ఓట్లు
- టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌కు 1,11,175 ఓట్లు
- 19 రౌండ్లలో 20,480 ఓట్లతో గెలుపు

పెదకూరపాడు: సార్వత్రిక ఎన్నికలల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ 20,480 ఓట్ల మోజార్టీతో సమీప ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి నంబూరు శంకరరావుపై గెలుపొందారు. మెదటి రౌండ్లలో కొంత మోజార్టీ సాధించిన వైఎస్సార్ సీపీ మిగిలిన రౌండ్లలో వెనుకబడింది. టీడీపీ అభ్యర్థికి 1,11,175, వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి 90,695 ఓట్లు వచ్చాయి.

రౌండ్లు	టీడీపీ	వైఎస్సార్‌సీపీ	మెజార్టీ
1.	5548	5003	545(టీడీపీ)
2.	5761	5766	5(వైఎస్సార్‌సీపీ)
3.	5504	5641	137(వైఎస్సార్‌సీపీ)
4.	3770	4800	1030(వైఎస్సార్‌సీపీ)
5.	4811	4916	105(వైఎస్సార్‌సీపీ)
6.	6457	5202	1255(టీడీపీ)
7.	6680	5951	429(టీడీపీ)
8.	6208	4169	2039(టీడీపీ)
9.	6399	5354	1045(టీడీపీ)
10	5089	4712	377(టీడీపీ)
11.	6668	4959	1709(టీడీపీ)
12.	6531	4587	1944(టీడీపీ)
13.	5629	4482	1147(టీడీపీ)
14.	5391	4771	620(టీడీపీ)
15.	5425	5669	2449(వైఎస్సార్‌సీపీ)
16.	5947	3428	25189టీడీపీ0
17.	6305	2989	3316(టీడీపీ)
18.	7161	3339	3822(టీడీపీ)
19.	6291	5057	1234(టీడీపీ)

గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం

ముప్పాళ్ళ: సార్వత్రిక ఎన్నికల ఫలితాల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో అలజడులు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా కర్ఫ్యూ అమలు చేసినట్లు ఎస్సై పి.హజరతయ్య మంగళవారం తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లో జరిగిన చిన్నపాటి ఘర్షణలపై ఇప్పటికే పలు కేసులు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం జరగకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సిబ్బందితో పాటుగా అదనపు పోలీసు బలగాలతో గ్రామాల్లో పూర్తిస్థాయిలో కర్ఫ్యూ అమలు చేశారు. నలుగురిని గుమికూడనివ్వకుండా, విజయోత్సవ వేడుకలు నిర్వహణను అడ్డుకొని గ్రామాల్లో పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు అమలు చేశారు. పోలీసులు చర్యలతో గ్రామాల్లో చిన్నపాటి దుకాణాలు, హోటళ్లు కూడా మూసివేయటంతో నిత్యావసర వస్తువులు అందుబాటులో లేక గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు.

పశువులకు వడదెబ్బ

- నిర్లక్ష్యం వహిస్తే మరణించే ప్రమాదం
- పోషణ చర్యలపై అవగాహన ఉండాలి
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పశువైద్యులు

సత్తెనపల్లి: వేసవిలో మనుషులతో పాటు పశువులు కూడా వడదెబ్బకు గురవుతాయి. పశు పోషణలో నిర్లక్ష్యం వహిస్తే వడదెబ్బ తగలడం ఖాయం. పశు పోషణ చర్యలు, చికిత్స తదితరాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. పగటిపూట ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతుండడంతో రైతులు అవగాహనతో పశు సంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు. ఉష్ణోగ్రత పెరిగి గాలిలో తేమ తగ్గినప్పుడు పశువులు ఎక్కువగా వడదెబ్బకు గురవుతాయి. గాలి ప్రసరణ సరిగ్గా లేని ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో కిక్కిరిసి ఉంచినప్పుడు, నీటి సౌకర్యం అందుబాటులో లేనప్పుడు పశువులు అధిక శ్రమకు గురై వేడిగాలులు తాకిడికి లోనైనప్పుడు వడదెబ్బకు గురవుతాయి. తెల్లజాతి పశువుల కంటే నల్లజాతి పశువులు ఎక్కువగా వడదెబ్బకు లోన వుతాయి

నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదం

బయటి ఉష్ణోగ్రతలు పశువుల శరీర ఉష్ణోగ్రతల కంటే ఎక్కువైనప్పుడు మెదడులోని హైపో థలామస్ స్వేథ గ్రంధుల నిర్వహణపై పర్యవేక్షణ కోల్పోతుంది. ఆ సందర్భాల్లో చర్మంపై స్వేచ్ఛ గ్రంథులు చెమట అధికంగా ప్రసారం చేసి పశువులకు అధిక ఉష్ణోగ్రతలకు లోను కాకుండా కాపాడతాయి. అదే సమయంలో చెమట ద్వారా శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ కోల్పోయి శరీర ప్రక్రియ మందగిస్తుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. శ్వాస, గుండె, నాడి వేగం పెరుగుతాయి. మూత్ర పిండాలు సక్రమంగా పరిచయకపోవడం వల్ల మూత్ర విసర్జన కుంటుపడుతుంది. పశువుల ఆరోగ్య పరిస్థితి విషమించి అపస్మారక స్థితిలోకి పోయి శ్వాస ఆడక చనిపోతాయి. పశువుల ఆరోగ్య పరిస్థితి గుర్తించి వెంటనే చికిత్స అందించాలి.



పాకలో ఉన్న పశువులు

లక్షణాలు..

వడదెబ్బ తగిలిన పశువుల శరీర ఉష్ణోగ్రత 108 డిగ్రీ పారన్ హీట్ కంటే ఎక్కువగా ఉంటుంది. చర్మం సున్నితత్వం కోల్పోయి గట్టిపడుతుంది. నోటి వెంట సొంగ పడు తుంది. పశువులు సరిగ్గా నడవలేక తూలుతూ పడుకోవడానికి ప్రయత్నిస్తాయి. నీటి కోసం చెట్ల కిందకు చేరుతాయి. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీలు దాటితే శ్వాస పీల్చుకోవడం కష్టమవుతుంది. ఫిట్స్ లక్షణాలతో పశువులు క్రమంగా అపస్మారక స్థితిలోకి వెళ్లి మరణిస్తాయి. శరీరం ఉష్ణోగ్రత 105 నుంచి 108 డిగ్రీలు దాటితే ప్రాణా పాయం సంభవిస్తుంది. వడదెబ్బ వల్ల చూడి పశువుల్లో గర్భస్రావాలు సంభవిస్తాయి. పశువుల్లో పునరుత్పత్తి ప్రక్రియ కుంటుపడి తాత్కాలిక వ్యంధత్వం సంభవిస్తుంది. పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుంది.

చల్లని ప్రదేశంలో కట్టేయాలి..

పశువు వడ దెబ్బకు గురైందని గుర్తించిన వెంటనే రైతులు పశువులను నీటిలో కడిగి చల్లని గాలి వీచే ప్రదేశానికి మార్చాలి. పశువుల శరీర ఉష్ణోగ్రతను గమనించి ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేరే వరకు పలుమార్లు నీటితో కడగాలి. వెంటనే సమీపంలోని వెటర్నరీ అసిస్టెంట్‌ని సంప్రదించి తగిన చికిత్స చేయించుకోవాలి.

నివారణ చర్యలు...

- పశుపోషకులు మేలైన యాజమాన్య పద్ధతులు, పోషణ విషయంలో శ్రద్ధ తీసుకుంటే వడదెబ్బ నుంచి పశువులను రక్షించుకోవచ్చు. వేసవిలో పగటి వేళల్లో మేత కోసం బయటకు వదలకూడదు. ఉదయం, సాయంత్రం చల్లగా ఉండే సమయాల్లో మాత్రమే బయట తిరగనివ్వాలి. తాగునీటిని ఎల్ల వేళలా అందుబాటులో ఉంచాలి.
- పశువులను రోజు మూడు సార్లు శుభ్రమైన నీటితో కడగాలి. నాటు జాతి పశువుల కంటే సంకరజాతి పశువులు త్వరగా వడదెబ్బకు గురవుతాయి. చెరువులు, కుంటలు ఉంటే పశువులను అందులో ఈదనివ్వాలి.
- వెలుతురు, గాలి బాగా ప్రసరించేలా ఎత్తైన పశువుల శాలను గడ్డితో నిర్మించుకోవాలి. వడగాలి తగలకుండా గోనె సంచులు కప్పాలి.
- మురుగు నీరు, కలుషిత నీరు తాగకుండా చూసుకోవాలి. పరిశుభ్రమైన నీటిని తాగేలా ఏర్పాటు చేయాలి.

ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



పశువులకు ఎండ తగలకుండా ఉదయం, సాయంత్ర వేళల్లో మేతకు తీసుకెళ్లాలి. ఎక్కువ సార్లు నీటితో కడగాలి. తాగేందుకు సమృద్ధిగా నీటిని అందించాలి. వేసవిలో వడదెబ్బ తగిలిన పశువులను వెంటనే చల్లటి నీరు పెట్టి కడిగి తల పై ఐస్ బ్యాగ్స్ కట్టాలి. వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్లు బకెట్లలో కలిపి తాపించాలి. పాలు ఇచ్చే పశువులను ఎప్పుడూ తడుపుతూ ఉండాలి. ఏడు నెలలు పైబడిన చూడి పశువులను ఎండకు బయటకు తీసుకెళ్లకుండా ఉండటం మంచిది.

–డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ ఏడీ, సత్తెనపల్లి

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య

- కార్పొరేట్ పాఠశాలల్లో సీట్లతో పేద విద్యార్థులకు మేలు
- 25 శాతం కేటాయింపుతో వారి జీవితాల్లో వెలుగులు
- సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో 203 మందికి లబ్ధి



విద్యార్థులు

సత్తెనపల్లి: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో పేద విద్యార్థుల ప్రవేశానికి రంగం సిద్ధమైంది. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం పేద పిల్లలకు 2024–25 విద్యా సంవత్సరంలో ఉచిత అడ్మిషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో విద్యా శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో 203 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. మిగిలిన పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఉన్నత చదువులే లక్ష్యంగా...

విజ్ఞానంతోనే పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో సమీప ప్రాంతాల పేద విద్యార్థులు ఉచితంగా చదువుకునే అవకాశాన్ని గతేడాది ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలనే నిబంధనలను పక్కాగా అమలు చేస్తోంది. ఐబీ, ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్ అమలవుతున్న ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. దీంతో సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో 203 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.

పారదర్శకతకు పెద్దపీట..

అన్ని వర్గాల పేద పిల్లలు ఒకటో తరగతి ప్రైవేట్ లేదా కార్పొరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ వ్యయంతో అభ్యసించే అవకాశాన్ని సర్కార్ కల్పించింది. ఉచితంగా నిర్బంధ విద్యా హక్కు చట్టం 12(1) (సీ) అమల్లో భాగంగా ప్రతి పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయించాలి. ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టింది. దరఖాస్తు మొదలు ఎంపిక వరకూ అంతా ఆన్‌లైన్‌లోనే చేపట్టి ఈ పథకం అమల్లో పారదర్శకతకు పెద్దపీట వేసింది.

సీట్ల కేటాయింపు, ఫీజుల చెల్లింపు ఇలా..

ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు అనాథ, దివ్యాంగ, హెచ్ఐవీ బాధితుల పిల్లలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బలహీన వర్గాల పిల్లలకు 6 శాతం మొత్తం 25 శాతం సీట్లను కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు 6–14 ఏళ్ల లోపు పిల్లల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.44 లక్షలు ఉండాలని నిర్ణయించింది. అర్బన్ పరిధిలోని పాఠశాలల్లో ఒక్కో అడ్మిషన్‌కు రూ.8 వేలు, రూరల్ పరిధిలోని అడ్మిషన్‌కు రూ.6,500 గా నిర్ణయించింది. ఈ మొత్తాన్ని ప్రభుత్వమే ఆయా పాఠశాలలకు చెల్లిస్తుంది. అయితే మన రాష్ట్రంలో అమ్మఒడి పథకం ద్వారా ఏటా ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు అందజేస్తుంది. ప్రైవేట్ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులకు అమ్మఒడి డబ్బుతోనే ఫీజు చెల్లిస్తారు. మిగిలిన సొమ్మును విద్యార్థి తల్లి లేదా సంరక్షకుల ఖాతాలో జమ చేస్తారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను ప్రభుత్వం ప్రకటించింది.

సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్‌లో సీట్ల కేటాయింపు..

మండలం	కేటాయించిన సీట్లు
సత్తెనపల్లి	96
ముప్పాళ్ళ	02
రాజుపాలెం	07
నకరికల్లు	05
పెదకూరపాడు	12
అమరావతి	45
క్రోసూరు	21
అచ్చంపేట	07
బెల్లంకొండ	08
మొత్తం	203

సద్వినియోగం చేసుకోవాలి



ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ ఆధారంగా పేద పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయిస్తాం. ఎంపికైన విద్యార్థులను చేర్చుకోబోమని చెప్పినా, అడ్మిషన్లు తిరస్కరించినా, ఫీజు చెల్లించాలని వేధించినా నిబంధనల మేరకు సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ అవకాశాన్ని పేద విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి.

–ఎ.శ్రీనివాసరావు, ఎంఈఓ, సత్తెనపల్లి

పచ్చని పంటకు పచ్చిరొట్ట

- పచ్చిరొట్టతో నేల సారవంతం
- మొక్కలకు అవసరమైన పోషకాల లభ్యత
- సాగుకు సరైన సమయం
- పంటకు అవసరమైన పోషకాలతో అధిక దిగుబడులు
- 50 శాతం రాయితీతో ఆర్బీకేల్లో అందుబాటులో విత్తనాలు
- సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్‌కు 2,103 క్వింటాళ్లకు ప్రతిపాదనలు

సత్తెనపల్లి: వరి సాగుకు ముందు పొలాల్లో పచ్చిరొట్ట వేయడం నేలకు ఎంతో మేలు చేస్తుంది. భూముల్లో సేంద్రీయ కర్బణం పెరిగి పంట దిగుబడులు పెంచుకోవచ్చు. అధిక మోతాదులో వేసే రసాయనక ఎరువులతో భూములు సారం కోల్పోతాయి. పచ్చిరొట్ట పైర్ల సాగుతో పెట్టుబడులు తగ్గడమే కాకుండా పంట దిగుబడులను పెంచు కోవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. భూమిని సారవంతం చేసుకో వడానికి వరి పంట వేసే పొలంలో పచ్చిరొట్ట ఎరువులైన జీలుగలు, పిల్లి పెసర, జనుము పంటలను వేసి పూత సమయంలో కలియ దున్నడం వల్ల నేల సారవంతమై అధిక దిగుబడులు సాధించడానికి దోహదం చేస్తాయి. సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాలకు ఇప్పటికే ఈ విత్తనాలు వచ్చాయి. విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా డి–క్రిష్ దరఖాస్తులో రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతు వాటా నగదు చెల్లిస్తే ఏపీ సీడ్స్ ద్వారా నాణ్యమైన విత్తనాలు పొందవచ్చు. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజక వర్గాలకు జీలుగా 948 క్వింటాళ్లు, జనుము 574 క్వింటాళ్లు, పిల్లి పెసర 581 క్వింటాళ్లు, మొత్తం 2,103 క్వింటాళ్లు విత్తనాలు అవసరమని ప్రతి పాదనలు పంపారు. జీలుగా కిలో రూ.88 అమ్ముతుండగా 50 శాతం సబ్సిడీతో రూ.44 కు, పిల్లి పెసర కిలో రూ.134 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.67కు, జనుము కిలో రూ.88 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.44 రైతులకు అందజే యనున్నారు.

పచ్చి రొట్టతో లాభాలు..

పచ్చి రొట్టను భూముల్లో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుంది. భూమి బాగా గుల్ల బారుతుంది. భూమిలో స్థూల సూక్ష్మ పోషకాల లభ్యత పెరుగుతుంది. భూమికి తేమను ఎక్కువ రోజులు నిలుపుకునే శక్తి వస్తుంది. పంట నాణ్యత పెరుగు తుంది. పంటకు మార్కెట్‌లో మంచి ధర పలుకుతుంది. పచ్చిరొట్టకు వేరు బుడిపెలు ఉండడం వల్ల నత్రజనిని స్థిరీకరిస్తాయి. సారవంతమైన నేలలను చౌడు భూములుగా మారకుండా నివారిస్తాయి. ఒకవేళ భూముల్లో ఏదైనా లవణాల సంఖ్య ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించి సారవంతమైన భూమిగా చేస్తాయి.

జీలుగలు...



సాగు చేసిన జీలుగ పంట

జీలుగా పైరును తేలికపాటి నేలల్లో, ఇసుక నేలల్లో సాగు చేసుకోవచ్చు. చౌడు భూముల్లోనూ సాగు చేయవచ్చు. చౌడులో ఉన్న లవణాలను తీసివేసి మంచి భూమిగా తయారు చేయడానికి ఈ జీలుగా పైరు ఉపయోగపడుతుంది. జీలుగ నుంచి ఎకరానికి ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుంది. ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువులో నీరు ఇంకిపోయే తేలికపాటి ఎర్ర నేలల్లో, ఇసుక నెలల్లో బాగా పెరుగుతుంది. ఈ జనముసు పచ్చిరొట్ట ఎరువుగా, పశువులకు మేతగాను ఉపయోగ పడుతుంది. జనుము పైరు త్వరగా పెరిగి మృదువైన ఆకులను ఇస్తుంది. ఎకరానికి 15 కిలోల విత్తనం అవసరం. పైరు పూతకు వచ్చే సమయంలో భూమిలో కలియ దున్నాలి. ఎకరానికి ఐదు నుంచి ఆరు టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుంది. ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువులో 16–24 కిలోల నత్రజని ఉంటుంది. అంతేకాకుండా 7.5 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ వస్తుంది.

మండలాల వారీగా పచ్చిరొట్ట విత్తనాల ఎలాట్ (క్వింటాళ్లలో)

మండలం	జీలుగలు	జనుము	పిల్లిపెసర	మొత్తం
సత్తెనపల్లి	55	64	100	219
ముప్పాళ్ళ	116	104	75	295
రాజుపాలెం	135	96	48	279
నకరికల్లు	229	107	55	391
పెదకూరపాడు	45	55	76	176
అమరావతి	93	30	64	187
క్రోసూరు	118	68	68	254
అచ్చంపేట	109	11	52	172
బెల్లంకొండ	48	39	43	130
మొత్తం	948	574	581	2,103

పెట్టుబడి వ్యయం తగ్గుతుంది....

జనుము, జీలుగ, పిల్లి పెసర తదితర రకాలను ఖరీఫ్, రబీకి మధ్య సాగు చేసుకోవాలి. వీటిని పూత దశ వరకు పెంచి ఖరీఫ్ పంట వేసేముందు భూమిలో కలియ దున్నాలి. పచ్చిరొట్ట పైర్లలో స్థూలపోషకాలు అధికంగా ఉంటాయి. నత్రజని 1.8 నుంచి 3.5 శాతం , భాస్వరం 0.1 నుంచి 0.3 శాతం, పొటాషియం 0.5 నుంచి 2 శాతం వరకు ఉంటాయి. స్థూల పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు సైతం భూమికి లభిస్తాయి. పంటల ఎదుగుదలకు ఈ మూడు పోషకాలు ఎంతో అవసరం. భూమి లోపల నిక్షిప్తమైన పోషకాలను ఈ పైర్లు వెలికి తీస్తాయి. పచ్చిరొట్ట సాగుతో 30 శాతం రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది. రైతులు ఆర్థికంగా లాభ పడటానికి పచ్చిరొట్ట పైర్లు దోహదం చేస్తాయి. ఎరువుల ధరలు ఆకాశం అంటుతున్న ప్రస్తుత తరుణంలో వీటి సాగుతో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది.

మండలంలో భారీ వర్షం

దుర్గి: నైరుతి రుతుపవనాల ప్రభావంతో మంగళవారం సాయంత్రం మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతులు పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. వర్షం కురవటంతో వ్యవసాయ పనులు చేసేందుకు నేల అనుకూలంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలలోకి నీరు చేరి ముటుకూరు వాగు, కోలగుట్ల వాగు స్వల్పంగా ప్రవహించాయి.

క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని విజేత బార్ అండ్ రెస్టారెంట్ ఎదుట మంగళవారం జరిగింది. వివరాల మేరకు..పట్టణానికి చెందిన షేక్ ముస్తఫా (46) రోడ్డుపై వెళ్తుండగా గుంటూరు వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ముస్తఫా పైనుంచి కారు వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు. చెవుల్లో నుంచి రక్త స్రావం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలకు పాల్పడితే కఠిన చర్యలు

నకరికల్లు: పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి.రాంబాబు మంగళవారం హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా వివాదాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అన్ని పార్టీలు సంయమనం పాటించి ప్రశాంతంగా ఉండాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన వారి గురించి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

అనుమతులు లేకుండా ర్యాలీలు వద్దు

రాజుపాలెం: ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మండలంలోని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ షమీర్ బాష బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం ఎస్ఐ సమస్యాత్మక గ్రామాలను సందర్శించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నారు. 6వ తారీకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. అందరు సమన్వయం పాటించాలని, అనుమతులు లేకుండా ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని హెచ్చరించారు.

మతి స్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య



వెల్దుర్తి: మతి స్థిమితం లేని ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సిద్దయ్య (33) ఎంఏ చదువుకొని ఉద్యోగం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాకపోవటంతో రెండేళ్ల నుంచి మతి స్థిమితం కోల్పోయాడు. ఈ నెల 2వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి.. సాయంత్రం వరకు సిద్దయ్య తిరిగి ఇంటికి రాకపోవటంతో బంధువులు గ్రామంలో విచారించినా ఎక్కడా లేడు. మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని గంగలకుంట రోడ్డుకు పక్కన గల చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సిద్దయ్య మృతదేహాన్ని చెట్టు నుంచి తొలగించి పోస్టుమార్టం నిర్వహించారు. సిద్ధయ్య తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. అనంతరం బొమ్మనబోయిన పెద బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సత్తెనపల్లిలో కూటమి అభ్యర్థి విజయం

- కన్నా లక్ష్మీనారాయణకు 27,196 ఓట్ల మెజార్టీ
- నియోజకవర్గంలో నాల్గవ స్థానంలో నిలిచిన నోటా

సత్తెనపల్లి: సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఓటర్లు ఎన్డీయే కూటమి అభ్యర్థి కన్నాలక్ష్మీ నారాయణకే అధికంగా ఓటు వేశారు. వైఎస్సార్ సీపీ నుంచి అంబటి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నుంచి చుక్కా చంద్రపాల్, బీఎస్పీ నుంచి పేరు పోగు నవీన్ బాబు, జాతీయ జనసేన పార్టీ నుంచి గోదా వెంకటరమణ, జై బీమ్‌రావు భారత్ పార్టీ నుంచి జొన్నలగడ్డ విజయ్ కుమార్, యాగ తులసి పార్టీ నుంచి యామోజి. హనుమంతురావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి రంగిశెట్టి నాగేశ్వరరావు, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి షేక్ దరియా వలి, స్వతంత్రులుగా గడ్డం రాంబాబు, పి.గోవింద రమేష్‌బాబు, జక్రియ కందుకూరి, పాడి మణికంఠ, మేకల వేణు మాధవరెడ్డి, మేకల సుబ్బారావు పోటీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,42,047 మంది ఉండగా 2,10,500 ఓట్లు పోలయ్యాయి. నియోజక వర్గంలో మొత్తం 274 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ఎన్డీయే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణకు 1,15,793 ఓట్లు రాగా ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి అంబటి రాంబాబుకు 88,597 ఓట్లు వచ్చాయి. కన్నా లక్ష్మీనారాయణ 27,196 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 78 పోలింగ్ బూత్‌ల్లో అంబటి రాంబాబు ఆధిక్యతను ప్రదర్శించగా 196 బూత్‌ల్లో కన్నా లక్ష్మీ నారాయణ ఆధిక్యతను చాటుకున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చుక్కా చంద్రపాల్‌కు 1,527 ఓట్లు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి పేరుపోగు నవీన్‌బాబుకు 628 ఓట్లు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి గోదా వెంకటరమణకు 116 ఓట్లు, జై బీమ్‌రావు భారత్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్‌కుమార్‌కు 162 ఓట్లు, యాగ తులసీ పార్టీ అభ్యర్థి యామోజి హనుమంతు రావుకు 105 ఓట్లు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి రంగిశెట్టి నాగేశ్వరరావుకు 84 ఓట్లు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి షేక్ దరియావలికి 45 ఓట్లు, స్వతంత్రులుగా బరిలో దిగిన గడ్డం రాంబాబుకు 58 ఓట్లు, పి.గోవింద రమేష్ బాబుకు 28 ఓట్లు, జక్రియ కందుకూరికి 207 ఓట్లు, పాడి మణికంఠకు 107 ఓట్లు, మేకల వేణుమాధవ రెడ్డికి 77 ఓట్లు, మేకల సుబ్బారావుకు 89 ఓట్లు రాగా.. నోటాకు 1,114 ఓట్లు వచ్చాయి. ఇక నియోజకవర్గంలో రౌండ్ల వారీగా ప్రధాన పార్టీల కు చెందిన ఇరువురు అభ్యర్థులకు వచ్చిన ఓట్లు, మెజార్టీ వివరాలు ఇలా..



కన్నా లక్ష్మీ నారాయణకు గెలుపు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న సత్తెనపల్లి ఆర్వో మురళీకృష్ణ

రౌండ్	అంబటి రాంబాబు	కన్నాలక్ష్మీనారాయణ	కన్నా మెజార్టీ
01	4,831	5,277	446
02	3,982	5,977	1,995
03	5,104	6,585	1,481
04	4,604	6,874	2,270
05	3,362	8,165	4,803
06	5,020	7,441	2,421
07	4,342	5,909	1,567
08	4,476	5,910	1,434
09	4,406	5,730	1,324
10	4,023	5,494	1,471
11	4,411	5,754	1,343
12	5,495	6,091	596
13	4,798	4,295 (అంబటి మెజార్టీ)	503
14	4,977	5,633	656
15	4,500	5,601	1,101
16	4,189	5,482	1,293
17	4,879	5,547	668
18	5,236	4,185 (అంబటి మెజార్టీ)	1,051
19	3,427	6,062	2,635
20	2,535	3,781	1,246
మొత్తం	88,597	1,15,793	27,196

ప్రవీణ్ వైపు.. పెదకూరపాడు

- వైఎస్సార్ సీపీ అభ్యర్థి నంబూరు శంకరరావుకు 90,695 ఓట్లు
- టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌కు 1,11,175 ఓట్లు
- 19 రౌండ్లలో 20,480 ఓట్లతో గెలుపు

పెదకూరపాడు: సార్వత్రిక ఎన్నికలల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ 20,480 ఓట్ల మెజార్టీతో సమీప ప్రత్యర్థి వైఎస్సార్ సీపీ అభ్యర్థి నంబూరు శంకరరావుపై గెలుపొందారు. మొదటి రౌండ్లలో కొంత మెజార్టీ సాధించిన వైఎస్సార్ సీపీ మిగిలిన రౌండ్లలో వెనుకబడింది. టీడీపీ అభ్యర్థికి 1,11,175, వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి 90,695 ఓట్లు వచ్చాయి.

రౌండ్లు	టీడీపీ	వైఎస్సార్‌సీపీ	మెజార్టీ
1.	5548	5003	545(టీడీపీ)
2.	5761	5766	5(వైఎస్సార్‌సీపీ)
3.	5504	5641	137(వైఎస్సార్‌సీపీ)
4.	3770	4800	1030(వైఎస్సార్‌సీపీ)
5.	4811	4916	105(వైఎస్సార్‌సీపీ)
6.	6457	5202	1255(టీడీపీ)
7.	6680	5951	429(టీడీపీ)
8.	6208	4169	2039(టీడీపీ)
9.	6399	5354	1045(టీడీపీ)
10	5089	4712	377(టీడీపీ)
11.	6668	4959	1709(టీడీపీ)
12.	6531	4587	1944(టీడీపీ)
13.	5629	4482	1147(టీడీపీ)
14.	5391	4771	620(టీడీపీ)
15.	5425	5669	2449(వైఎస్సార్‌సీపీ)
16.	5947	3428	25189టీడీపీ0
17.	6305	2989	3316(టీడీపీ)
18.	7161	3339	3822(టీడీపీ)
19.	6291	5057	1234(టీడీపీ)

గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం

ముప్పాళ్ళ: సార్వత్రిక ఎన్నికల ఫలితాల కౌంటింగ్ నేపథ్యంలో గ్రామాల్లో అలజడులు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా కర్ఫ్యూ అమలు చేసినట్లు ఎస్సై పి.హజరతయ్య మంగళవారం తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పలు గ్రామాల్లో జరిగిన చిన్నపాటి ఘర్షణలపై ఇప్పటికే పలు కేసులు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం జరగకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సిబ్బందితో పాటుగా అదనపు పోలీసు బలగాలతో గ్రామాల్లో పూర్తిస్థాయిలో కర్ఫ్యూ అమలు చేశారు. నలుగురిని గుమికూడనివ్వకుండా, విజయోత్సవ వేడుకలు నిర్వహణను అడ్డుకొని గ్రామాల్లో పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు అమలు చేశారు. పోలీసులు చర్యలతో గ్రామాల్లో చిన్నపాటి దుకాణాలు, హోటళ్ల కూడా మూసివేయటంతో నిత్యావసర వస్తువులు అందుబాటులో లేక గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు.

పశువులకు వడదెబ్బ

- నిర్లక్ష్యం వహిస్తే మరణించే ప్రమాదం
- పోషణ చర్యలపై అవగాహన ఉండాలి
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పశువైద్యులు

సత్తెనపల్లి: వేసవిలో మనుషులతో పాటు పశువులు కూడా వడదెబ్బకు గురవుతాయి. పశు పోషణలో నిర్లక్ష్యం వహిస్తే వడదెబ్బ తగలడం ఖాయం. పశు పోషణ చర్యలు, చికిత్స తదితరాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. పగటిపూట ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతుండడంతో రైతులు అవగాహనతో పశు సంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు. ఉష్ణోగ్రత పెరిగి గాలిలో తేమ తగ్గినప్పుడు పశువులు ఎక్కువగా వడదెబ్బకు గురవుతాయి. గాలి ప్రసరణ సరిగ్గా లేని ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో కిక్కిరిసి ఉంచినప్పుడు, నీటి సౌకర్యం అందుబాటులో లేనప్పుడు పశువులు అధిక శ్రమకు గురై వేడిగాలులు తాకిడికి లోనైనప్పుడు వడదెబ్బకు గురవుతాయి. తెల్లజాతి పశువుల కంటే నల్లజాతి పశువులు ఎక్కువగా వడదెబ్బకు లోన వుతాయి

నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదం

బయటి ఉష్ణోగ్రతలు పశువుల శరీర ఉష్ణోగ్రతల కంటే ఎక్కువైనప్పుడు మెదడులోని హైపో థలామస్ స్వేథ గ్రంధుల నిర్వహణపై పర్యవేక్షణ కోల్పోతుంది. ఆ సందర్భాల్లో చర్మంపై స్వేచ్ఛ గ్రంథులు చెమట అధికంగా ప్రసారం చేసి పశువులకు అధిక ఉష్ణోగ్రతలకు లోను కాకుండా కాపాడతాయి. అదే సమయంలో చెమట ద్వారా శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ కోల్పోయి శరీర ప్రక్రియ మందగిస్తుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. శ్వాస, గుండె, నాడి వేగం పెరుగుతాయి. మూత్ర పిండాలు సక్రమంగా పరిచయకపోవడం వల్ల మూత్ర విసర్జన కుంటుపడుతుంది. పశువుల ఆరోగ్య పరిస్థితి విషమించి అపస్మారక స్థితిలోకి పోయి శ్వాస ఆడక చనిపోతాయి. పశువుల ఆరోగ్య పరిస్థితి గుర్తించి వెంటనే చికిత్స అందించాలి.



పాకలో ఉన్న పశువులు

లక్షణాలు..

వడదెబ్బ తగిలిన పశువుల శరీర ఉష్ణోగ్రత 108 డిగ్రీ పారన్ హీట్ కంటే ఎక్కువగా ఉంటుంది. చర్మం సున్నితత్వం కోల్పోయి గట్టిపడుతుంది. నోటి వెంట సొంగ పడు తుంది. పశువులు సరిగ్గా నడవలేక తూలుతూ పడుకోవడానికి ప్రయత్నిస్తాయి. నీటి కోసం చెట్ల కిందకు చేరుతాయి. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీలు దాటితే శ్వాస పీల్చుకోవడం కష్టమవుతుంది. ఫిట్స్ లక్షణాలతో పశువులు క్రమంగా అపస్మారక స్థితిలోకి వెళ్లి మరణిస్తాయి. శరీరం ఉష్ణోగ్రత 105 నుంచి 108 డిగ్రీలు దాటితే ప్రాణా పాయం సంభవిస్తుంది. వడదెబ్బ వల్ల చూడి పశువుల్లో గర్భస్రావాలు సంభవిస్తాయి. పశువులో పునరుత్పత్తి ప్రక్రియ కుంటుపడి తాత్కాలిక వ్యంధత్వం సంభవిస్తుంది. పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుంది.

చల్లని ప్రదేశంలో కట్టేయాలి..

పశువు వడ దెబ్బకు గురైందని గుర్తించిన వెంటనే రైతులు పశువులను నీటిలో కడిగి చల్లని గాలి వీచే ప్రదేశానికి మార్చాలి. పశువుల శరీర ఉష్ణోగ్రతను గమనించి ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేరే వరకు పలుమార్లు నీటితో కడగాలి. వెంటనే సమీపంలోని వెటర్నరీ అసిస్టెంట్‌ని సంప్రదించి తగిన చికిత్స చేయించుకోవాలి.

నివారణ చర్యలు...

- పశుపోషకులు మేలైన యాజమాన్య పద్ధతులు, పోషణ విషయంలో శ్రద్ధ తీసుకుంటే వడదెబ్బ నుంచి పశువులను రక్షించుకోవచ్చు. వేసవిలో పగటి వేళల్లో మేత కోసం బయటకు వదలకూడదు. ఉదయం, సాయంత్రం చల్లగా ఉండే సమయాల్లో మాత్రమే బయట తిరగనివ్వాలి. తాగునీటిని ఎల్ల వేళలా అందుబాటులో ఉంచాలి.
- పశువులను రోజు మూడు సార్లు శుభ్రమైన నీటితో కడగాలి. నాటు జాతి పశువుల కంటే సంకరజాతి పశువులు త్వరగా వడదెబ్బకు గురవుతాయి. చెరువులు, కుంటలు ఉంటే పశువులను అందులో ఈదనివ్వాలి.
- వెలుతురు, గాలి బాగా ప్రసరించేలా ఎత్తైన పశువుల శాలను గడ్డితో నిర్మించుకోవాలి. వడగాలి తగలకుండా గోనె సంచులు కప్పాలి.
- మురుగు నీరు, కలుషిత నీరు తాగకుండా చూసుకోవాలి. పరిశుభ్రమైన నీటిని తాగేలా ఏర్పాటు చేయాలి.

ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



పశువులకు ఎండ తగలకుండా ఉదయం, సాయంత్ర వేళల్లో మేతకు తీసుకెళ్లాలి. ఎక్కువ సార్లు నీటితో కడగాలి. తాగేందుకు సమృద్ధిగా నీటిని అందించాలి. వేసవిలో వడదెబ్బ తగిలిన పశువులను వెంటనే చల్లటి నీరు పెట్టి కడిగి తల పై ఐస్ బ్యాగ్స్ కట్టాలి. వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్లు బకెట్లలో కలిపి తాపించాలి. పాలు ఇచ్చే పశువులను ఎప్పుడూ తడుపుతూ ఉండాలి. ఏడు నెలలు పైబడిన చూడి పశువులను ఎండకు బయటకు తీసుకెళ్లకుండా ఉండటం మంచిది.

–డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ ఏడీ, సత్తెనపల్లి

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య

- కార్పొరేట్ పాఠశాలల్లో సీట్లతో పేద విద్యార్థులకు మేలు
- 25 శాతం కేటాయింపుతో వారి జీవితాల్లో వెలుగులు
- సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో 203 మందికి లబ్ధి

సత్తెనపల్లి: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో పేద విద్యార్థుల ప్రవేశానికి రంగం సిద్ధమైంది. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం పేద పిల్లలకు 2024–25 విద్యా సంవత్సరంలో ఉచిత అడ్మిషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో విద్యాశాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో 203 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. మిగిలిన పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఉన్నత చదువులే లక్ష్యంగా...

విజ్ఞానంతోనే పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో సమీప ప్రాంతాల పేద విద్యార్థులు ఉచితంగా చదువుకునే అవకాశాన్ని గతేడాది ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలనే నిబంధనలను పక్కాగా అమలు చేస్తోంది. ఐబీ, ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్ అమలవుతున్న ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. దీంతో సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో 203 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.

పారదర్శకతకు పెద్దపీట..

అన్ని వర్గాల పేద పిల్లలు ఒకటో తరగతి ప్రైవేట్ లేదా కార్పొరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ వ్యయంతో అభ్యసించే అవకాశాన్ని సర్కార్ కల్పించింది. ఉచితంగా నిర్బంధ విద్యా హక్కు చట్టం 12(1) (సీ) అమల్లో భాగంగా ప్రతి పాఠశాలలో 25 శాతం సీట్లు కేటాయించాలి. ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టింది. దరఖాస్తు మొదలు ఎంపిక వరకూ అంతా ఆన్‌లైన్‌లోనే చేపట్టి ఈ పథకం అమల్లో పారదర్శకతకు పెద్దపీట వేసింది.

సీట్ల కేటాయింపు, ఫీజుల చెల్లింపు ఇలా..

ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు అనాథ, దివ్యాంగ, హెచ్ఐవీ బాధితుల పిల్లలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బలహీన వర్గాల పిల్లలకు 6 శాతం మొత్తం 25 శాతం సీట్లను కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు 6–14 ఏళ్ల లోపు పిల్లల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.44 లక్షలు ఉండాలని నిర్ణయించింది. అర్బన్ పరిధిలోని పాఠశాలల్లో ఒక్కో అడ్మిషన్‌కు రూ.8 వేలు, రూరల్ పరిధిలోని అడ్మిషన్‌కు రూ.6,500 గా నిర్ణయించింది. ఈ మొత్తాన్ని ప్రభుత్వమే ఆయా పాఠశాలలకు చెల్లిస్తుంది. అయితే మన రాష్ట్రంలో అమ్మఒడి పథకం ద్వారా ఏటా ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు అందజేస్తుంది. ప్రైవేట్ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులకు అమ్మఒడి డబ్బుతోనే ఫీజు చెల్లిస్తారు. మిగిలిన సొమ్మును విద్యార్థి తల్లి లేదా సంరక్షకుల ఖాతాలో జమ చేస్తారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను ప్రభుత్వం ప్రకటించింది.



విద్యార్థులు

సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్‌లో సీట్ల కేటాయింపు..	
మండలం	కేటాయించిన సీట్లు
సత్తెనపల్లి	96
ముప్పాళ్ళ	02
రాజుపాలెం	07
నకరికల్లు	05
పెదకూరపాడు	12
అమరావతి	45
క్రోసూరు	21
అచ్చంపేట	07
బెల్లంకొండ	08
మొత్తం	203

సద్వినియోగం చేసుకోవాలి



ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ ఆధారంగా పేద పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయిస్తాం. ఎంపికైన విద్యార్థులను చేర్చుకోబోమని చెప్పినా, అడ్మిషన్లు తిరస్కరించినా, ఫీజు చెల్లించాలని వేధించినా నిబంధనల మేరకు సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ అవకాశాన్ని పేద విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి.

–ఎ.శ్రీనివాసరావు, ఎంఈఓ, సత్తెనపల్లి

పచ్చని పంటకు పచ్చిరొట్ట

- పచ్చిరొట్టతో నేల సారవంతం
- మొక్కలకు అవసరమైన పోషకాల లభ్యత
- సాగుకు సరైన సమయం
- పంటకు అవసరమైన పోషకాలతో అధిక దిగుబడులు
- 50 శాతం రాయితీతో ఆర్బీకేల్లో అందుబాటులో విత్తనాలు
- సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్‌కు 2,103 క్వింటాళ్లకు ప్రతిపాదనలు

సత్తెనపల్లి: వరి సాగుకు ముందు పొలాల్లో పచ్చిరొట్ట వేయడం నేలకు ఎంతో మేలు చేస్తుంది. భూముల్లో సేంద్రీయ కర్బణం పెరిగి పంట దిగుబడులు పెంచుకోవచ్చు. అధిక మోతాదులో వేసే రసాయనక ఎరువులతో భూములు సారం కోల్పోతాయి. పచ్చిరొట్ట పైర్ల సాగుతో పెట్టుబడులు తగ్గడమే కాకుండా పంట దిగుబడులను పెంచు కోవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. భూమిని సారవంతం చేసుకో వడానికి వరి పంట వేసే పొలంలో పచ్చిరొట్ట ఎరువులైన జీలుగలు, పిల్లి పెసర, జనుము పంటలను వేసి పూత సమయంలో కలియ దున్నడం వల్ల నేల సారవంతమై అధిక దిగుబడులు సాధించడానికి దోహదం చేస్తాయి. సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాలకు ఇప్పటికే ఈ విత్తనాలు వచ్చాయి. విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా డి-క్రిష్ దరఖాస్తులో రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతు వాటా నగదు చెల్లిస్తే ఏపీ సీడ్స్ ద్వారా నాణ్యమైన విత్తనాలు పొందవచ్చు. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజక వర్గాలకు జీలుగా 948 క్వింటాళ్లు, జనుము 574 క్వింటాళ్లు, పిల్లి పెసర 581 క్వింటాళ్లు, మొత్తం 2,103 క్వింటాళ్లు విత్తనాలు అవసరమని ప్రతి పాదనలు పంపారు. జీలుగా కిలో రూ.88 అమ్ముతుండగా 50 శాతం సబ్సిడీతో రూ.44 కు, పిల్లి పెసర కిలో రూ.134 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.67కు, జనుము కిలో రూ.88 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.44 రైతులకు అందజే యనున్నారు.

పచ్చి రొట్టతో లాభాలు..

పచ్చి రొట్టను భూముల్లో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుంది. భూమి బాగా గుల్ల బారుతుంది. భూమిలో స్థూల సూక్ష్మ పోషకాల లభ్యత పెరుగుతుంది. భూమికి తేమను ఎక్కువ రోజులు నిలుపుకునే శక్తి వస్తుంది. పంట నాణ్యత పెరుగు తుంది. పంటకు మార్కెట్‌లో మంచి ధర పలుకుతుంది. పచ్చిరొట్టకు వేరు బుడిపెలు ఉండడం వల్ల నత్రజనిని స్థిరీకరిస్తాయి. సారవంతమైన నేలలను చౌడు భూములుగా మారకుండా నివారిస్తాయి. ఒకవేళ భూముల్లో ఏదైనా లవణాల సంఖ్య ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించి సారవంతమైన భూమిగా చేస్తాయి.

జీలుగులు...



సాగు చేసిన జీలుగ పంట

జీలుగా పైరును తేలికపాటి నేలల్లో, ఇసుక నేలల్లో సాగు చేసుకోవచ్చు. చౌడు భూముల్లోనూ సాగు చేయవచ్చు. చౌడులో ఉన్న లవణాలను తీసివేసి మంచి భూమిగా తయారు చేయడానికి ఈ జీలుగా పైరు ఉపయోగపడుతుంది. జీలుగ నుంచి ఎకరానికి ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుంది. ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువులో నీరు ఇంకిపోయే తేలికపాటి ఎర్ర నేలల్లో, ఇసుక నెలల్లో బాగా పెరుగుతుంది. ఈ జనమును పచ్చిరొట్ట ఎరువుగా, పశువులకు మేతగాను ఉపయోగ పడుతుంది. జనుము పైరు త్వరగా పెరిగి మృదువైన ఆకులను ఇస్తుంది. ఎకరానికి 15 కిలోల విత్తనం అవసరం. పైరు పూతకు వచ్చే సమయంలో భూమిలో కలియ దున్నాలి. ఎకరానికి ఐదు నుంచి ఆరు టన్నుల పచ్చిరొట్ట ఎరువు వస్తుంది. ఐదు టన్నుల పచ్చిరొట్ట ఎరువులో 16–24 కిలోల నత్రజని ఉంటుంది. అంతేకాకుండా 7.5 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ వస్తుంది.

మండలాల వారీగా పచ్చిరొట్ట విత్తనాల ఎలాట్ (క్వింటాళ్లలో)				
మండలం	జీలుగలు	జనుము	పిల్లిపెసర	మొత్తం
సత్తెనపల్లి	55	64	100	219
ముప్పాళ్ళ	116	104	75	295
రాజుపాలెం	135	96	48	279
నకరికల్లు	229	107	55	391
పెదకూరపాడు	45	55	76	176
అమరావతి	93	30	64	187
క్రోసూరు	118	68	68	254
అచ్చంపేట	109	11	52	172
బెల్లంకొండ	48	39	43	130
మొత్తం	948	574	581	2,103

పెట్టుబడి వ్యయం తగ్గుతుంది....

జనుము, జీలుగ, పిల్లి పెసర తదితర రకాలను ఖరీఫ్, రబీకి మధ్య సాగు చేసుకోవాలి. వీటిని పూత దశ వరకు పెంచి ఖరీఫ్ పంట వేసేముందు భూమిలో కలియ దున్నాలి. పచ్చిరొట్ట పైర్లలో స్థూలపోషకాలు అధికంగా ఉంటాయి. నత్రజని 1.8 నుంచి 3.5 శాతం , భాస్వరం 0.1 నుంచి 0.3 శాతం, పొటాషియం 0.5 నుంచి 2 శాతం వరకు ఉంటాయి. స్థూల పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు సైతం భూమికి లభిస్తాయి. పంటల ఎదుగుదలకు ఈ మూడు పోషకాలు ఎంతో అవసరం. భూమి లోపల నిక్షిప్తమైన పోషకాలను ఈ పైర్లు వెలికి తీస్తాయి. పచ్చిరొట్ట సాగుతో 30 శాతం రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది. రైతులు ఆర్థికంగా లాభ పడటానికి పచ్చిరొట్ట పైర్లు దోహదం చేస్తాయి. ఎరువుల ధరలు ఆకాశం అంటుతున్న ప్రస్తుత తరుణంలో వీటి సాగుతో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది.

మండలంలో భారీ వర్షం

దుర్గి: నైరుతి రుతుపవనాల ప్రభావంతో మంగళవారం సాయంత్రం మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో రైతులు పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. వర్షం కురవటంతో వ్యవసాయ పనులు చేసేందుకు నేల అనుకూలంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలలోకి నీరు చేరి ముటుకూరు వాగు, కోలగుట్ల వాగు స్వల్పంగా ప్రవహించాయి.